క్లుప్తంగా

సన్మానం



వెల్దుర్తి(తూప్రాన్): ఉద్యోగ సాధకులను సన్మానిస్తున్న ఎంఈఓ యాదగిరి

వెల్దుర్తి(తూప్రాన్): మండలంలోని మానెపల్లి గ్రామానికి చెందిన రాఘవుల నరేందర్‌రెడ్డి ఎస్‌ఏ(సోషల్), వెల్దుర్తికి చెందిన ముల్క రవీందర్ ఎస్‌ఏ(ఇంగ్లీష్), కొల్చారం మండలం కొంగోడు గ్రామానికి చెందిన స్వప్న, శేఖర్ దంపతులు ఎస్జీటీలుగా నియామకమయ్యారు. దీంతో ప్రభుత్వ కొలువులు సాధించిన వారిని ఎంఈఓ యాదగిరి, కాంగ్రెస్ జిల్లా నాయకుడు నరేందర్‌రెడ్డి, ఎస్టీటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశంతో పాటు ఆయా గ్రామాల యువకులు, బంధువులు శాలువాలతో సత్కరించారు. సమాజంలో ఉపాధ్యాయ వృత్తికి ఎంతో విలువుందని, భవిష్యత్‌లో విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసి మరింత ఉన్నత స్థానానికి చేరుకోవాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ మాజీ చైర్మన్‌లు వెంకటేశం, శ్రీనివాస్, భిక్షపతి, అమరేందర్‌రెడ్డి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డికి ఆహ్వానం



ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డికి ఆహ్వాన పత్రిక అందిస్తున్న చందాయిపేట నాయకులు

చేగుంట(తూప్రాన్): మండలంలోని చందాయిపేటలో వీరహనుమాన్ ఆలయ వార్షికోత్సవంలో పాల్గొనాలని దుబ్బాక ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డికి ఆహ్వాన పత్రిక అందించినట్లు మాజీ ఎంపీటీసీ నగేష్ తెలిపారు. దుబ్బాకలో ఎమ్మెల్యేను కలిసి ఈ నెల 15 నుంచి 17 వరకు నిర్వహించే వీరహనుమాన్ ఆలయ వార్షికోత్సవ పూజలకు రావాలని కోరినట్లు చెప్పారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో గ్రామ నాయకులు శోభన్, ప్రదీప్, నాగరాజు, మల్లేష్, రాజు, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

అమ్మవారి లడ్డూ రూ.1.10 లక్షలు



పాపన్నపేట(మెదక్): కొడుపాకలో అమ్మవారి పూజల్లో కాంగ్రెస్ నాయకులు

పాపన్నపేట(మెదక్): మండల పరిధిలోని కొడుపాకలో దేవి నవరాత్రుల్లో భాగంగా అమ్మవారి లడ్డూను గ్రామానికి చెందిన భూమేశ్ రూ.1,10,010 కు కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు సతీశ్, మహేశ్, మోహన్, గ్రామస్తులు పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు.

శివాజీ విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ



భూమిపూజ చేసిన అనంతరం యువకులు

కొల్చారం(నర్సపూర్): రంగంపేటలోని బస్టాండ్ ఆవరణలో ఛత్రపతి శివాజీ నూతన విగ్రహ ఏర్పాటుకు శనివారం భూమిపూజ నిర్వహించారు. గ్రామ యువత ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమానికి రంగంపేట ఆశ్రమ పీఠాధిపతి మాధవానంద స్వామి హాజరై విగ్రహ మార్గనిర్దేశం చేశారు. కార్యక్రమంలో యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

తుల్జాపూర్‌కు పాదయాత్ర



పాదయాత్రగా తరలి వెళ్తున్న భక్తులు

రేగోడ్(మెదక్): మండల కేంద్రం రేగోడ్ నుంచి తుల్జాపూర్ భవానిమాత ఆలయానికి ఆదివారం పాదయాత్రగా తరలివెళ్లారు. ముప్పైమంది భక్తులు సుమారు నాలుగేళ్లుగా పాదయాత్ర చేస్తున్నారు. ఇందులో మాజీ సర్పంచ్ సునీత, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు మల్లికార్జున్ తదితరులు ఉన్నారు.

అంబరాన్నంటిన దసరా వేడుకలు



చిలప్‌చెడ్(నర్సాపూర్): గౌతాపూర్‌లో ఆయుధ పూజలో పాల్గొన్న నాయకులు, గ్రామస్తులు



వెల్దుర్తి(తూప్రాన్): వాయిద్యాల నడుమ అమ్మవారి ఊరేగింపు

విజయ దశమి వేడుకలు అంబరాన్నంటాయి. జిల్లా వ్యాప్తంగా శనివారం ఉదయం శమీ వృక్షానికి పూజలు నిర్వహించారు. అందరూ నూతన వస్త్రాలు ధరించి, పాలపిట్టను దర్శించుకొని ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఈ ఆయా గ్రామాల్లో రావణాసుర దహనం చేశారు. శమీ ఆకులను ఒకరికొకరు పంచుకుంటూ విజయదశమి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.



వెల్దుర్తి(తూప్రాన్): రావణాసుర ప్రతిమ దహనం



పాపన్నపేట మెదక్‌లో..



చేగుంటలో పాలపిట్ట దర్శనం కోసం వెళ్తున్న గ్రామస్తులు



రామాయంపేటలో పాలపిట్ట దర్శనానికి వెళ్తున్న గ్రామస్తులు



పెద్దశంకరంపేటలో...



గోమారంలో దసరా వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సునీతారెడ్డి



రేగోడ్(మెదక్): శమీ వృక్షానికి పూజ చేస్తున్న గ్రామస్తులు



కౌడిపల్లి(నర్సాపూర్): తునికి నల్లపోచమ్మ ఆలయంలో అమ్మవారికి పూజలు



చిన్నశంకరంపేట(మెదక్): నార్సింగి మండలం శేరిపల్లిలో పాలపిట్టను చూసేందుకు వెళ్తున్న గ్రామస్తులు



నర్సాపూర్ రూరల్: నర్సాపూర్ కాలేజీ గ్రౌండ్‌లో..



కౌడిపల్లి(నర్సాపూర్): రాజిపేటలో రావణాసుర ప్రతిమ



కౌడిపల్లిలో ..



కొల్చారం(నర్సాపూర్): రంగంపేటలో..



నిజాంపేటలో పోలీస్ స్టేషన్‌లో ఆయుధ పూజ



మనోహరాబాద్(తూప్రాన్): కాళ్లకల్‌లో ..



టేక్మాల్‌లో..

వాటర్‌ప్లాంట్ నిర్మాణానికి భూమిపూజ

వెల్దుర్తి(తూప్రాన్): మండలంలోని హస్తాల్‌పూర్ గ్రామస్తులకు శుద్ధజలం అందించడానికి గ్రామానికి చెందిన నర్సింహారెడ్డి ముందుకొచ్చారు. గ్రామంలో రూ.5కే 20లీటర్ల తాగునీరు అందించాలనే లక్ష్యంతో వాటర్‌ప్లాంట్ నిర్మాణానికి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో యువకులు పాల్గొన్నారు.

వెల్మకన్నలో ..

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని వెల్మకన్నలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి గ్రామస్తులు భూమిపూజ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఉపాధ్యక్షుడు నవీన్‌గుప్తా, మాజీ సర్పంచ్‌లు రాజేందర్, ప్రకాష్, గంగాగౌడ్, లక్ష్మణ్, అంబేడ్కర్ యూత్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రాజిపేటలో ..

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని రాజిపేటలో గౌడ సంఘం ఆధ్వర్యంలో రహదారిపై రామగిరి శ్రీరామక్షేత్ర కమాన్ నిర్మాణానికి భూమిపూజ చేశారు. గ్రామ గౌడసంఘం ఆధ్వర్యంలో కమాన్ నిర్మించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ గౌడసంఘం సభ్యులు, గ్రామస్తులు, నాయకులు పాల్గొన్నారు.



వెల్దుర్తి(తూప్రాన్): వాటర్‌ప్లాంట్‌కు భూమిపూజ చేస్తున్న నాయకులు



కౌడిపల్లి(నర్సాపూర్): వెల్మకన్నలో ఎస్సీ కమ్యూనిటీ భవనం నిర్మాణానికి భూమి పూజ

సద్వినియోగం చేసుకోవాలి

శివ్వంపేట(నర్సాపూర్): మండల ప్రజల కోసం ఉచితంగా అందిస్తున్న మినరల్ వాటర్‌ని సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ నాయకుడు నవీన్‌గుప్తా అన్నారు. తన తల్లిదండ్రులైన దివంగత అంజమ్మ మల్లేశంల జ్ఞాపకార్థం శనివారం మండల కేంద్రం శివ్వంపేటలో ఉచిత మినరల్ వాటర్ పంపిణీ ప్రారంభించారు. కాంగ్రెస్ నాయకులు ప్రభులింగంగౌడ్, గౌరీశంకర్, తదితరులు ఉన్నారు.

భూ వివాదంలో 9 మందిపై కేసు నమోదు

శివ్వంపేట(నర్సాపూర్): భూ వివాదంలో గొడవ పడిన 9 మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ మహిపాల్‌రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని నవాబుపేట గ్రామానికి చెందిన అన్నదమ్ములు విఠల్ రెడ్డి, రాఘవరెడ్డిల మధ్య శనివారం రాత్రి భూ వివాదంలో ఇరువర్గాలకు చెందిన వారు గొడవ పడి, దాడులు చేసుకున్నారు. దీంతో 9 మందిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

తల్లి, కుమారుడు అదృశ్యం

చిన్నశంకరంపేట(మెదక్): కుటుంబ కలహాలతో తల్లి, కుమారుడు అదృశ్యమైన సంఘటన నార్సింగి మండలం శేరిపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. నార్సింగి ఎస్‌ఐ అహ్మద్ మోహినొద్దీన్ కథనం మేరకు... శేరిపల్లి గ్రామానికి చెందిన చెప్యాల బాబు మెద్చల్‌లో నివాసం ఉంటూ దసరా పండుగకు స్వగ్రామానికి వచ్చాడు. కాగా శనివారం భార్య జ్యోతితో గొడవపడి, గ్రామంలో దసరా ఉత్సవాలు చూసేందుకు వచ్చాడు. తిరిగి వెళ్లే సరికి ఇంట్లో భార్య, కుమారుడు కన్పించలేదు. ఇరుగు పొరుగు వద్ద, బంధువుల వద్ద వెతికినా.. వారి ఆచూకీ లభ్యం కాలేదు. దీంతో భార్య, కుమారుడు కన్పించడంలేదని పోలీస్‌లకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదుతో విచారణ చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

'భగీరథ'ను నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వం

నారాయణఖేడ్: ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించాలనే ఉద్దేశంతో బీఆర్ఎస్ ప్రవేశపెట్టిన మిషన్ భగీరథ పథకాన్ని ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సంజీవన్‌రావుపేట్‌లో కలుషిత నీరు తాగి అస్వస్థతకు గురై ఖేడ్ ప్రాంతీయ ఆస్పత్రి, గ్రామంలో చికిత్స పొందుతున్న బాధితులను ఆదివారం ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. ప్రభుత్వం స్వచ్ఛమైన తాగునీటిని అందించే పరిస్థితిలో లేకపోవడంతోనే కలుషితనీరు తాగి గ్రామస్తులు ఆస్పత్రుల చుట్టూ తిరుగుతున్నారన్నారు. ఆయన వెంట మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు పరమేష్, మున్సిపల్ మాజీ చైర్మన్ నజీబ్, పరశురాం, పట్టణ పార్టీ అధ్యక్షుడు నగేష్, సాయిరెడ్డి, నవాబ్, సంగప్ప ఉన్నారు.



బాధితుడిని పరామర్శిస్తున్న భూపాల్‌రెడ్డి

భక్తిశ్రద్ధలతో దుర్గామాత నిమజ్జనం

దేవీ నవరాత్రులు అంగరంగ వైభవంగా తొమ్మిది రోజుల పాటు కొనసాగాయి. ఆయా గ్రామాల్లో భక్తులతో పూజలు అందుకున్న దుర్గామాత నిమజ్జన శోభాయాత్ర ఆదివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అందంగా తీర్చిదిద్దిన వాహనాల్లో అమ్మవారి విగ్రహాన్ని ఉంచి, సంప్రదాయ నృత్యాలు, భజన, సాంస్కృతిక కార్యక్రమాల మధ్య శోభాయాత్ర కొనసాగింది. అనంతరం విగ్రహాలను చెరువుల్లో నిమజ్జనం చేశారు.



నర్సాపూర్‌రూరల్: పెద్దచింతకుంటలో..



కొల్చారం(నర్సాపూర్): అప్పాజీపల్లిలో..



మనోహరాబాద్(తూప్రాన్): కాళ్లకల్‌లో..



రేగోడ్(మెదక్): దుర్గమ్మ శోభాయాత్ర



శివ్వంపేట(నర్సాపూర్): పిల్లుట్లలో ..



కౌడిపల్లి(నర్సాపూర్): రాజిపేటలో ..



తూప్రాన్‌లో దుర్గాభవాని శోభాయాత్ర



పెద్దశంకరంపేట(మెదక్): అమ్మవారి నిమజ్జన వేడుకల్లో భక్తులు



శివ్వంపేట(నర్సాపూర్): గోమారంలో దుర్గమాతకు పూజలు చేస్తున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి



పాపన్నపేట(మెదక్): కొడుపాకలో..



టేక్మాల్‌లో..